ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 248 । హైదరాబాద్ 11-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ: పార్లమెంటులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పై విపక్ష 'ఇండియా' కూటమి అవిశ్వాస తీర్మానానికి సోమవారంనాడు నోటీసు ఇచ్చింది. మిగతా2లో



2లో

స్కాలర్‌షిప్‌ల ఆదాయ పరిమితి రూ.8 లక్షలకు పెంచండి

## ప్రధాని నరేంద్రమోదీకి తమిళనాడు సీఎం స్టాలిన్ లేఖ




## ఏపీకి అన్యాయం జరిగింది

### సరిదిద్దే బాధ్యత తీసుకోండి పవన్ కు ఉండవల్లి లేఖ

అమరావతి : 2014లో విభజన కారణంగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను తీసుకోవాలని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను సీనియర్ రాజకీయ నేత, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు.

ఈ మేరకు ఆయన నాలుగు పేజీల లేఖను రాశారు బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవి రాబట్టుకోవడానికి శ్రద్ధ తీసుకోవాలని అభ్యర్థించారు. మిగతా2లో






• మహిళలకు గుడ్ న్యూస్

## సంక్రాంతి నుంచి..

# ఫ్రీ బస్సు జర్నీ!

ఏపీలో మహిళలకు పండుగే పండుగే

నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు
విధివిధానాల రూపొందిస్తున్న సర్కార్
వివరాలు తెలిపిన ప్రభుత్వ విప్ వెంకటరావు
నిజమేనన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి : రాష్ట్రంలో మహిళలకు కూటమి ప్రభుత్వం శుభవార్త వినిపించింది . సంక్రాంతి పండుగ నుండి మరొక పథకాన్ని అమలు చేయడానికి కసరత్తు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అత్యంత ముఖ్యమైన ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కీలక ప్రకటన చేశారు. మిగతా2లో



## డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా ఏపీ.. మంత్రి నారాయణ

ఉమ్మడిగుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2025 అక్టోబర్ 2 నాటికి వ్యర్థాలను సమర్ధవంతంగా నిర్వహణ చేయడం ద్వారా డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కృషి చేస్తామని, త్వరలో కాకినాడ, నెల్లూరుల్లో, కడప, కర్నూల్, అనంతపురం దగ్గర వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. మిగతా2లో

## మాకు రక్షణ కల్పించండి.. డీజీని కలిసిన మంచు మనోజ్

మనోజ్ ఇంట్లో హైడ్రామా కొనసాగుతుంది. మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం, పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా, మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలిసి తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డిని కలిశారు.



2లో

## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ: పార్లమెంటులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పై విపక్ష 'ఇండియా' కూటమి అవిశ్వాస తీర్మానానికి సోమవారంనాడు నోటీసు ఇచ్చింది. ఈ తీర్మానంపై 71 మంది ఎంపీలు సంతకాలు చేసినట్టు తెలిసింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సహా ఇండియా కూటమి పార్టీలు దీనిపై సంతకాలు చేశాయి. ఈ రెండు పార్టీలు అదానీ అంశంపై కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నాయి. పార్లమెంటు ఆవరణలో నిర్వహించిన నిరసనల్లోనూ పాల్గొనలేదు. కాగా, ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానానికి ఆమోదం లభించడం సాంకేతికంగా సాధ్యం కాదని, 14 రోజుల నోటీస్ పీరియడ్ ఉండాలని, శీతాకాల సమావేశాలు ముగియడానికి ఇప్పుడు కేవలం 8 రోజులే ఉన్నాయని చెబుతున్నారు.

సభను సజావుగా సాగనీయకుండా అడ్డుకుంటున్నారంటూ జగ్‌దీప్ ధన్‌ఖడ్ విపక్ష కూటమి నేతలను తరచు సభాసమావేశాల్లో మందలిస్తున్నారు. అయితే, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ విపక్షాల పట్ల ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని, తమకు మాట్లేడేందుకు సమయం ఇవ్వడం లేదని, అడుగడుగునా తమను మాట్లాడనీయకుండా అడ్డుకుంటున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి 50 మంది ఎంపీల మద్దతు అవసరం కాగా, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేసినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు.

మరోవైపు, పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీపై వచ్చిన ఆరోపణలపై జేపీసీ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్ష నేతలు మంగళవారంనాడు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అదానీ, ప్రధాని నరేంద్ర మోదీ క్యారీక్యాచర్లు ఉన్న వినూత్నమైన బ్యాగులు ధరించి పార్లమెంటు వెలుపల వీరు నిరసనకు దిగారు. సోమవారం సైతం ప్రధాని మోదీ, అదానీల ముఖం మాస్కులను కొందరు ధరించి పార్లమెంటు ముఖద్వారం వెలుపల నిరసన జరిపారు. వీరితో రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ నిర్వహించారు

## ఎడతెగని అదానీ లొల్లి
## పార్లమెంట్ సమావేశాలు మళ్లీ వాయిదా



అలా ప్రారంభం కాగానే.. ఇలా వాయిదా
అదానీ వ్యవహారంపై చర్చజరపాల్సిందే
ఉభయ సభల్లో కాంగ్రెస్ ఎంపీల పట్టు
రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం?
తీర్మానంపై ప్రతిపక్ష ఎంపీల సంతకాలు
తగిన సమయం కేటాయిండం లేదని ఆరోపణలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నిన్న వాయిదా పడిన ఉభయ సభలు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. అయితే.. సభ ప్రారంభమైన నిమిషాల వ్యవధిలోనే లోక్‌సభ, రాజ్యసభ వాయిదా పడ్డాయి. అదానీ వ్యవహారంపై ప్రతిపక్ష ఎంపీల ఆందోళనతో ఉభయ సభలు మధ్యాహ్నం 12వరకు వాయిదా పడ్డాయి. మరోవైపు సమావేశాల ప్రాంభానికి ముందు కాంగ్రెస్ ఎంపీలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన పార్లమెంట్ అనెక్స్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో భేటీ అయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

తమపై వివక్షా వైఖరిని ప్రదర్శిస్తున్న రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు యోచిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన తీర్మానంపై 50 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్టు ఆ వర్గాలు సోమవారం తెలిపాయి. రాజ్యసభ నుంచి తాము తరచు వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖడ్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు చైర్మన్ తగినంత సమయాన్ని కేటాయించడం లేదని వారు భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.

## ఇక మహిళలకు పండుగే పండుగ
## సంక్రాంతి నుంచి ఫ్రీ బస్సు..

అమరావతి : రాష్ట్రంలో మహిళలకు కూటమి ప్రభుత్వం శుభవార్త వినిపించింది . సంక్రాంతి పండుగ నుండి మరొక పథకాన్ని అమలు చేయడానికి కసరత్తు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అత్యంత ముఖ్యమైన ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సంక్రాంతి నుంచి అందుబాటులోకి వస్తుందని ఈ పథకం అమలులో భాగంగా బస్సులకు కొరత లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఇదే విషయాన్ని రవాణ శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి ధృవీకరించారు..

ఆటో డ్రైవర్లకు ఇబ్బంది లేకుండా ..

ఈ పథకం కారణంగా ఆటో డ్రైవర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలాగా వారిని దృష్టిలో పెట్టుకుని విధివిధానాలను రూపొందించే పనిలో కూటమి ప్రభుత్వం ఉందని సమాచారం . ఇక సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తే నెలకు 250 కోట్ల రూపాయల వరకు భారం పడుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ క్రమంలో ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ఏ సర్వీసులకు వర్తింప చేయాలన్న అంశం పైన కూటమి సర్కార్ ఫోకస్ పెట్టింది. అంతేకాదు ఎంత పరిమితి వరకు దీనిని అమలు చేయాలన్న దాని పైన కూడా దృష్టి సారించి పక్కాగా ఈ పథకాన్ని అమలులోకి తీసుకురానుంది.

## డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా ఏపీ.. మంత్రి నారాయణ

ఉమ్మడిగుంటూరు, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2025 అక్టోబర్ 2 నాటికి వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహణ చేయడం ద్వారా డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కృషి చేస్తామని, త్వరలో కాకినాడ, నెల్లూరుల్లో, కడప, కర్నూల్, అనంతపురం దగ్గర వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిందాల్ ఏపి ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవి చారి, అధికారులతో కలిసి చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలం కొండవీడు గ్రామ పంచాయితీ పరిధిలోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని పురపాలక అండ్ పట్టణాభివృద్ధి మంత్రి సందర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ౌ% రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, 2025లో గాంధీ జయంతి నాటికి డంపింగ్ యార్డ్ లు లేకుండా సమర్థవంతంగా వ్యర్థాలను నిర్వహణ చేయడానికి ప్రత్యేక ప్రణాలికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజల మీద గత ప్రభుత్వం విధించిన చెత్త పన్నుని చట్టపరంగా రద్దు చేసి, చెత్తని సమర్థవంతంగా నిర్వహణ చేయడం ద్వారా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2014-19 మధ్యలో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై వివిధ రాష్ట్రాలు, దేశాల్లో స్టడీ చేసి, ఉత్తమ విధానాలతో ఆంధ్రప్రదేశ్ లో 10ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, అందులో భాగంగా గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు స్థల సేకరణ జరగడం, ప్లాంట్ల నిర్మాణ పనులు వేగంగా చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

తదుపరి ప్రభుత్వం మారిన తర్వాత చెత్త మీద పన్నులు విధించి ప్రజలపై భారాలు వేయడంపై చూపిన శ్రద్ధ చెత్త నిర్వహణపై చూపకపోవడం, చెత్త నిర్వహణకు దోహదం చేసే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ల నిర్మాణంపై దృష్టి సారించకపోవడం వలన రాష్ట్రంలో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గత ప్రభుత్వం పోగుచేసిన లెగసి వ్యర్థాలను క్లియర్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు సుమారు 6890 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి జరిగితే, అందులో ఉమ్మడి గుంటూరు జిల్లాలో, విశాఖపట్నంలో జిందాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్లాంట్ ల్లో 2160 టన్నుల వ్యర్థాలను (31 శాతం) ట్రీట్ మెంట్ చేస్తున్నారన్నారు. ప్లాంట్ల పరిధిలోని 50 నుండి 60 కిలోమీటర్ల పరిధిలోని కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ, నగర పంచాయితీల్లో వ్యర్థాల సమర్థ నిర్వహణకు మార్గం సుగమమైందన్నారు.

త్వరలో కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూల్, అనంతపురం దగ్గర వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోయే 3ఏళ్ల కాలంలో రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీల్లో సాలీడ్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణ, త్రాగునీరు, రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమృత్-2, ఏఐఐబి నిధుల వినియోగంపై నిర్లక్ష్యం వలన కేంద్ర ప్రభుత్వం నుండి అందే నిధులు సక్రమంగా అందలేదని, త్వరలో వాటి సద్వినియోగంపై దృష్టి పెడతామని పేర్కొన్నారు. జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ని చాలా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ప్లాంట్ వలన విజయవాడ, గుంటూరు, మంగళగిరి తాడేపల్లి 3 కార్పోరేషన్లు, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, పొన్నూరు, తెనాలి 6 మున్సిపాలిటీల్లో ఉత్పన్నమవుతున్న వ్యర్థాలు, డంపింగ్ యార్డ్ ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ%ౌ% భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు, మున్సిపల్ మంత్రి నారాయణ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వందల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేస్తున్నా చుట్టు పక్కల ప్రజలకు ఏవిధమైన సమస్య లేకుండా ప్లాంట్ లను నిర్వహిస్తున్నారన్నారు. ప్లాంట్ నిర్వహణ సమర్థతను గుర్తించి కాలుష్య నియంత్రణ మండలి అవార్డులను కూడా జిందాల్ కి అందించిందన్నారు. ఇటువంటి ప్లాంట్ లు ప్రతి జిల్లాలో నిర్మాణం చేయడం ద్వారా రోజురోజుకి పెరుగుతున్న వ్యర్థాల నిర్వహణకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భవిష్యత్ లో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో రోల్ మోడల్ గా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా 2047 విజన్ డాక్యుమెంట్ లో కూడా ముఖ్యమంత్రి పొందుపరిచారని తెలిపారు.

చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ%ౌ% రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా వ్యర్థాల ద్వారా గంటకు 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, రోజుకి 12వందల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే జిందాల్ ప్లాంట్ ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు తార్కాణమన్నారు. తడి, పొడి వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేయడం జిందాల్ ప్లాంట్ ప్రత్యేకత అని, కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్య రక్షణకు ప్లాంట్ లు దోహదపడుతున్నాయన్నారు.

గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ.. జిందాల్ ప్లాంట్ కు గుంటూరు నగరపాలక సంస్థ నుండి ప్రతిరోజు సరాసరి 317టన్నుల వ్యర్థాలను తరలిస్తున్నామన్నారు. దీని వలన నగరంలో ఉత్పన్నమవుతున్న వ్యర్థాలను వెంటనే అదే రోజు డిస్పోజ్ అవ్వడం వలన పర్యావరణహితంగా ఉంటుందన్నారు. తొలుత జిందాల్ ప్లాంట్ లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, డీసిఎస్ కంట్రోల్ రూమ్ లు, వాటి పనితీరును జిందాల్ ఏపి ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవి చారి వివరించారు.

పర్యటనలో గుంటూరు నగరపాలక సంస్థ సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ సుందర్ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌ల ఆదాయ పరిమితి రూ.8 లక్షలకు పెంచండి
## ప్రధాని నరేంద్రమోదీకి తమిళనాడు సీఎం స్టాలిన్ లేఖ

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ఆదాయ పరిమితిని రూ.8 లక్షలకు పెంచాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రధాని నరేంద్రమోదీకి ఆయన లేఖ రాశారు. ఆ లేఖను తన ఎక్స్ ఎకౌంట్‌లో స్టాలిన్ పోస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు వారి కుటుంబ వార్షికాదాయం రూ.2.50 లక్షల వరకు ఉండాలనే నిబంధన ఉందని లేఖలో గుర్తు చేశారు ఆ పరిమితిని రూ.8 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ (ఈడబ్ల్యూఎస్) కోటా కింద లబ్ధిపొందేందుకు వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలుగా ఉండాలని నిర్దేశించిందని గుర్తు చేశారు. ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ) నివేదికలోని గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) ఇతర వర్గాల విద్యార్థులతో పోల్చితే ఎస్సీ, ఎస్టీ, ఇతర బీసీ కులాల విద్యార్థులు వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో ఆయా వర్గాల ఎన్‌రోల్‌మెంట్ శాతం పెంచాలన్నా, ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలన్న స్కాలర్‌షిప్‌ల జారీకి వారి కుటుంబ ఆదాయ పరిమితిని పెంచడమే మార్గమని సూచించారు. తన విజ్ఞప్తిని వీలైనంత త్వరగా పరిష్కరించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## గత ప్రభుత్వంలో మహిళా మంత్రులు కూడా తామేమీ తక్కువ కాదన్నట్లుగా

అమరావతి, డిసెంబర్ 10:

గత 5 ఏళ్లలో వైసీపీ భూ బకాసురులు రాష్ట్రంలో వేలాది ఎకరాలు కబ్జా చేశారని టీడీపీ ఎమ్మెల్సీ, శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ, అసైన్డ్, వక్ఫ్, లిడ్ క్యాప్ భూముల వరకు అన్నీ కొట్టేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి ఈ ఐదు నెలల్లో వచ్చిన లక్ష 74 వేల ఫిర్యాదుల్లో 68 వేల ఫిర్యాదులు భూకబ్జాలపైనే అని తెలిపారు. వైసీపీ భూమాఫియాకు హెడ్ జగన్ అయితే, సమన్వయకర్తలు సజ్జల, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు అంటూ వ్యాఖ్యలు చేశారు.నాలుగు వేల ఎకరాల కాకినాడ పోర్టు భూములను బెదిరింపులతో కేవలం రూ.12 కోట్లకు కొట్టేశారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు పాలనను గాలికొదిలి భూములు కబ్జా చేశారని ఆరోపించారు. విశాఖలో వేలాది ఎకరాలు ఆక్రమించారన్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెయ్యి ఎకరాల జమీందారు భూములు కబ్జా చేశారన్నారు. వీళ్ళ అక్రమాలు బయటపడకుండా ఉండేందుకే మదనపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రికార్డులు తగలబెట్టారని విమర్శించారు.పల్నాడులో పిన్నెల్లి బ్రదర్స్ 1000 కోట్ల విలువైన భూములు కొట్టేశారన్నారు. అనంతపురం జిల్లాలో కేతిరెడ్డి బ్రదర్స్ సోలార్ భూములు కూడా వదల్లేదన్నారు. తామేమీ తక్కువ కాదన్నట్టు మహిళా మంత్రులు రోజా, ఉషశ్రీ చరణ్ కూడా భూములు కబ్జా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై విజయసాయిరెడ్డి అవాకులు చెవాకులు పేలితే సహించేదిలేదని ఎమ్మెల్సీ పంచుమరి అనురాధ హెచ్చరించారు

## ఏపీకి అన్యాయం జరిగింది :సరిదిద్దే బాధ్యత తీసుకోండి పవన్ కు ఉండవల్లి లేఖ

అమరావతి : 2014లో విభజన కారణంగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను తీసుకోవాలని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను సీనియర్ రాజకీయ నేత, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన నాలుగు పేజీల లేఖను రాశారు బీజేపీతో కలిసి అధికారంలో ఉండటంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సినవి రాబట్టుకోవడానికి శ్రద్ధ తీసుకోవాలని అభ్యర్థించారు. సుప్రీంకోర్టులో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని కూడా ఒక కొలిక్కి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు..

పార్లమెంట్‌లో రాజ్యసభ విభజన జరిగిన తీరును లేఖలో ప్రస్తావించిన ఆయనే.. ఈ విషయంపై నేను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉంది.. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదన్నారు.. గతంలో ఇలాంటి విషయాలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని, . రాష్ట్రం తరఫున సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని నిర్ణయించారు.. కానీ, కారణాలేమైనా అవి అమలు కాలేదని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు..



అయితే, ఈ విషయంపై శ్రద్ధ తీసుకుని.. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరూ తర్వాత మనకు జరిగిన అన్యాయం విషయమై చర్చకు నోటీసులు ఇప్పించాలని కోరారు. సుప్రీంకోర్టులో చాలా కాలంగా పెండింగ్‌లో పడిపోయిన రాష్ట్ర విభజన అంశాన్ని త్వరితగతిన ఒక కొలిక్కి తీసుకురావాలని అన్నారు ఉండవల్లి .

## మాకు రక్షణ కల్పించండి..
## డీజీని కలిసిన మంచు మనోజ్

మనోజ్ ఇంట్లో హైడ్రామా కొనసాగుతుంది. మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం, పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా, మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలిసి తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డిని కలిశారు. తన ఫ్యామిలీలో జరుగుతున్న పరిణామాలను ఆయనకు వివరించారు. తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

మరోవైపు, కొడుకు మనోజ్, కోడలు మౌనిక నుంచి తనకు ప్రాణహాని ఉందని మోహన్ బాబు లేఖ ద్వారా రాచకొండ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

# జిల్లా న్యాయ సేవా సదన్




**కర్నూల్ డిసెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్):**

మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ను శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం. వెంకట హరినాథ్ ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ప్రపంచం లో పోర, రాజకీయ, హక్కులకు సంబందించి అంతర్జాతీయ ఒప్పందం పై అవగాహన కల్పించడానికి 1948 నుంచి ఏట డిసెంబర్ 10 న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ను జరుపుకుంటున్నా మని తెలిపారు. మానవ హక్కులు స్వేచ్ఛ, స్వతంత్రాలకు సంభందించిన అంశమని తెలిపారు. ఈ ఏడాది మా హక్కులు మన భవిష్యత్ ప్రస్తుతం అనే నినాదం తో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నా మని తెలిపారు. అనంతరం మానవ హక్కుల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో చీఫ్ లీగల్ అయిడ్ డిఫేన్స్ కౌన్సెల్ యస్.మనోహర్, డి. సి. పి. ఓ. శారద,ఎన్. జి. ఓ. రాయపాటి శ్రీనివాసులు, పోలీస్ అధికారులు, పానల్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

**ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో కలెక్టర్ల సమావేశం**

**అమరావతి,డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్): :-**

రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

## 4 వ జాబ్ మేళా ను ప్రారంభించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్




నంద్యాల డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్):
గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు
ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియం బొమ్మల సత్రం నందు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ మస్తాన్ వలి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శశికళ , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 2 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 80 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు .

# ఉత్తమ మరుగుదొడ్లకు పురస్కారాలు అందజేసిన జిల్లా కలెక్టర్

**నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లా అంతటా ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం అవగాహనా సదస్సులు"**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, డిసెంబరు, 10( రిపబ్లిక్ న్యూస్): :**




ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం క్యాంపెయిన్ లో భాగంగా ఉత్తమ మరుగుదొడ్లు నిర్వహించిన వారికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పురస్కారాలు అందజేశారు.

మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో "హమారా శౌచాలయ్-హమారా సమ్మాన్" కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు పరిశుభ్రంగా నిర్వహించిన వారికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు జిల్లా అంతటా "హమారా సౌచాలయ-హమారా సమ్మాన్" పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించి, ఉత్తమ వ్యక్తిగత, కమ్యూనిటీ మరుగుదొడ్లు గల వారిని జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన 10 మందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వినియోగంలో లేని టాయిలెట్లను గుర్తించి వినియోగంలోకి తెచ్చేలా అవగాహన కలిగించడం, నిర్వహణ పై చైతన్యం తీసుకొని రావడం, పాఠశాలలలో, అంగన్వాడీ కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో టాయిలెట్ల మరమ్మత్తులు ఉన్నవాటిని గుర్తించి మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వాటర్ ట్యాంక్ లలో నీటిని తనిఖీలు జరిపి, పారిశుధ్యం పై బహిరంగ మల విసర్జన పై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

అంతేకాకుండా పారిశుధ్య కార్మికులకు పనిముట్లను అందజేయడం, సన్మానించడం వంటి కార్యక్రమాలతో పాటు వారికీ ప్రభుత్వ పథకాలు అందేలా నమోదు చేయడం, ప్రజల్లో మరుగుదొడ్లని వాడేలా ప్రవర్తనా మార్పులను తీసుకువచ్చేలాగున, ఓ.డి.ఎఫ్ కోసం కృషి చేయడం జరిగిందన్నారు.

అనంతరం గూడూరు మండలం జూలేకల్ గ్రామానికి చెందిన జె.వెంకటమ్మ, కర్నూలు మండలం గార్గేయపురం గ్రామానికి చెందిన రెడ్డిపోగు సోమన్న, వెల్దుర్తి మండలం బోగోలు గ్రామానికి చెందిన ఈ.లక్ష్మీదేవి, వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన పార్వతమ్మ, కల్లూరు మండలం తడకనపల్లె గ్రామానికి చెందిన షేక్ పర్వీన్, కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామానికి చెందిన కె.భక్షు బీ, గోనెగండ్ల మండలం గంజేహల్లి గ్రామానికి చెందిన సి.మహేశ్వరి, తుగ్గలి మండలం తుగ్గలి గ్రామానికి చెందిన హరిజన రత్నమయ్య, కర్నూలు మండలం రేమట గ్రామానికి చెందిన ఎం. రత్నాకర్, గోనెగండ్ల మండలం కర్నూర్ గ్రామానికి చెందిన బి.కృష్ణవేణి (సర్పంచ్)లకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు.కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ గుర్రాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ప్రీమియం చెల్లించాలి - మండల వ్యవసాయ అధికారి స్వాతి

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్):-**

రబీలో పంట సాగు చేసిన రైతులు గడువులోగా పంటల బీమా ప్రీమియంను చెల్లించాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారిని రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనం పొందడం కోసం రబి సీజన్లో సాగుచేసిన వరి, జొన్న, మినుము పంటలకు ఎన్సిఐపి పోర్టల్ లో మీసేవ కేంద్రాల్లో వ్యక్తిగతంగా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారిని సూచించారు. వరి పైరుకు డిసెంబర్ 30లోపు ప్రీమియం చెల్లించాలన్నారు. జొన్న, మినుము పైర్లకు ఈనెల 15 లోపు ప్రీమియం చెల్లించాలని చెప్పారు. అలాగే ఈనెల 11న వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు రైతులు వరి కోతలను తాత్కాలికంగా ఆపాలన్నారు. కోసి కళల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో నిలువ చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్యాధికారిని గౌసియా బేగం పశుగణన సర్వేకి రైతులు సహకరించాలని కోరారు. పశుగ్రాస పెంపకం గురించి ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఎఎ సామ్రాట్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో మంగళవారం 29

# గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**-6 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు మొత్తం 1206 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు, డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్)::-**

జిల్లాలో మంగళవారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు...

మంగళవారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం గజనహల్లి గ్రామం 46 , నందవరం మండలం సోమలగూడూరు గ్రామం 56, కొసిగి మండలం సత్తనూర్ గ్రామం 38, తుంబిగనూరు గ్రామం 4, మంత్రాలయం మండలం బుదూర్ గ్రామం 13, పెద్దకడబూరు మండలం బప్పలదొడ్డి గ్రామం 6 , ఆదోని మండలం హానవాలు 26, మదిరే 60, హొలగుంద మండలం ఎల్లార్తి గ్రామం 13, కౌతాళం మండలం హాల్వి గ్రామం 58, ఎమ్మిగనూరు మండలం ఎమ్మిగనూరు గ్రామం 40, సర్థపురం గ్రామం 6. కర్నూల్ రెవెన్యూ డివిజన్ లోని ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామం 52, కల్లూరు మండలం పర్ల గ్రామం 66, వెల్దుర్తి మండలం లక్ష్మీ నగరం గ్రామం 32, కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం 46, కర్నూల్ రూరల్ మండలం పూడూరు గ్రామం 24, గూడూరు మండలం పెంచికలపాడు గ్రామం 9, సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామం 6. పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం జూటూరు గ్రామం 14, తుగ్గలి మండలం ముక్కెల గ్రామం 13, క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామం 7, మద్దికేర మండలం యాదవల్లి గ్రామం 8, ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం 21, చిప్పగిరి మండలం నెమకల్ గ్రామం 21, ఆస్పరి మండలం ములుగుందం గ్రామం 12, హాలహర్వి మండలం బాపూరం గ్రామం 1, పచ్చరపల్లి గ్రామం 1, దేవనకొండ మండలం జిల్లేడుబుడకల గ్రామం 10 మొత్తం 29 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 709 అర్జీలను అధికారులు స్వీకరించారు..

ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 4, ఇంటి పట్టాల కొరకు 5, ప్రభుత్వ భూమి కొరకు 1, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 21, రీ సర్వే గ్రీవెన్సు 9, జిఎస్ డబ్ల్యూఎస్/మీసేవ గ్రీవెన్స్ 2, ఇనామ్స్ గ్రీవెన్స్ 1, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 569, రెవెన్యూ అండ్ అదర్ కోర్ట్స్ 1, ఇతరాలు 96 మొత్తం కలిపి 709 అర్జీలు వచ్చాయి.రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది(మొదటి రోజున) 270 అర్జీలు , 9 వ తేది ( రెండవ రోజు) 227 అర్జీలు, 10 వ తేది 709 అర్జీలు మొత్తం ఇప్పటి వరకు 1206 అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.

# 11, 12వ తేదీల్లో కలెక్టర్ల సమావేశం

**ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండో కలెక్టర్ల సమావేశం**

**అమరావతి,డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్): :-**



రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశం జరగనుంది. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధ, గురువారాల్లో ఈ సదస్సు జరగనుంది. ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహిస్తోంది. సమావేశం మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, నరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీయే, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

# జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం











## -జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్.

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 10, రిపబ్లిక్ న్యూస్ ::

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా సర్వతోముఖఅభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక %ం% వాణిజ్య పన్నులు మరియు మంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా మంత్రులు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి లతో కలిసి సుదీర్ఘ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మన బాధ్యతలను గుర్తించుకొని జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్ లో ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు సమిష్టి కృషి చేయాలని మంత్రి తెలిపారు. సరైన సమయంలో రాష్ట్ర ప్రజలు సరైన నాయకున్ని ఎన్నుకొని కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చారన్నారు. లేనిపక్షంలో వెండి లెటర్ పై ఉన్న రాష్ట్రం అధఃపాతాళానికి వెళ్లిపోయే ప్రమాదం జరిగేదన్నారు. దాదాపు లక్ష 32 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రివర్గం శక్తికి మించి పనిచేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా అధికారులందరూ సహకరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆగిపోయిన 73 పథకాలను ఆరు వేల కోట్ల రూపాయలతో పునరుద్ధరించామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజావసరలకు ఉపయోగపడే పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని పరుగుపెట్టే దిశలో కమిట్మెంట్తో పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి పనిచేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి, ఇతర ధాన్యపు పంటలకు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయడంతో పాటు 48 గంటలలో రైతులకు సంబంధిత మొత్తాలను అందజేస్తామన్నారు. రైస్ మిల్లు ట్రేడర్లతో సమావేశం నిర్వహించి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ చేసే రైతులకు సంబంధిత కంపెనీల ప్రతినిధులను పిలిపించి ఆయిల్ ఫామ్స్ సాగు దిగుబడి లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శాసన సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను ప్రత్యేక లేడ్జర్ బుక్ లో నమోదు చేసుకొని సాధ్యాసాధ్యాలపై శాసనసభ్యులకు తిరిగి వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తూ 65 వేల ఎకరాలలో ఉన్న ఫ్రీ హెూల్డ్ భూములపై ప్రత్యేక విచారణ చేపట్టాలన్నారు. ఆళ్లగడ్డ నంద్యాల, పట్టణాల్లో కేసి కెనాల్ ఆధీనంలో ఉన్న భూముల ఆక్రమణపై కమిటీ ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. రాష్ట్ర రోడ్లు భవనములు, మౌలిక సదుపాయాలు పెట్టబడులు శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని సంక్షేమము అభివృద్ధి సమానంగా తీసుకొని సమాన స్థాయిలో తీసుకొని పరుగులు పెట్టిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ సహకరించాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తే ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు. జాతీయా రహదారులు, రైల్వే, సాగు నీటి ప్రాజెక్ట్ లకు అవసరమైన భూసేకరణకు ఫారెస్ట్ అధికారులు సహకరించాలన్నారు. శాసనసభ్యులు సూచించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు చేయాలని సూచించారు. రానున్న వేసవి నీ దృష్టిలో ఉంచుకొని తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పటినుంచే ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సిసి రోడ్లు, గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేసి 50 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమావేశంలో శాసనసభ్యులు సూచించిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విషయాలు క్షుణ్ణంగా చర్చించామని ప్రభుత్వం పని చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చెప్పట్టిన పనులను పూర్తి చేయాలన్నారు.రాబోయే ఒకటి,రెండు సంవత్సరాలు ఇబ్బందికరంగా వుతుందని వున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్ళలన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధినీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు కూడా వన్ బి రికార్డులు తీసుకొని పంటరనాల మంజూరు చేయాలని అన్ని బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రికి వివరించారు. ఉపాధి హామీ పథకం క్రింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులను అన్ని మండలాలకు సమాన స్థాయిలో విభజించి రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డోన్ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో తాగు నీటి నివారణకు గోరుకల్లు రిజ్వయర్ నుండి చేపట్టిన తాగు నీటి పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తిచేయాలని మంత్రిని కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రకృతి, ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న సమగ్ర రక్షిత నీటి పథకాన్ని పూర్తిచేసి 20 గ్రామాలకు నీరు అందించాలని మంత్రిని కోరారు. పాణ్యం శాసనసభ్యులు గౌరవ చరితారెడ్డి మాట్లాడుతూ గడివేముల మండలంలో పంట నష్టపోయిన సోయాబీన్ రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సు - తహసిల్దార్ పద్మావతి




బండి ఆత్మకూరు, డిసెంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్):-

మండలంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసిల్దార్ పద్మావతి మంగళవారం మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో 8 వినతులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఇందులో ఎఫ్ లైన్ కోసం మూడు దరఖాస్తులు, రీప్లేస్మెంట్ 2, మోటేషన్ కోసం మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆమె చెప్పారు. రైతుల వినతులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ సదస్సులో మండల సర్వేయర్ పర్వీన్, దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి గోపి, వీఆర్వో అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కిషోరి వికాసం ఒక్కరోజు శిక్షణ

బండి ఆత్మకూరు, డిసెంబర్ 10,( రిపబ్లిక్ న్యూస్):-

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు కిషోరి వికాసం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మంగళవారం తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు బుధవారం ఒక్క రోజు శిక్షణ నిర్వహించడం జరుగుతందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొనాలని ఆమె కోరారు.

## రైలు పట్టాలపై గుర్తుతెలియ మృతదేహం



నంద్యాల క్రైం, డిసెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్): నంది పల్లె మార్గ మధ్యలో ఉన్న రైలు పట్టాలపై రైలు ప్రమాదంలో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు గుర్తించామని రైల్వే పోలీసులు తెలిపారు. దాదాపు 25 నుండి 30 సంవత్సరాలు వయస్సు గల యువకుడు తెల్లని, పసుపచ్చ వర్ణంలో ఉన్న టీ షర్టు ధరించడంతోపాటు కుడి చేతికి ఒక గడియారం( వాచీ) ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసు వర్గాలు తెలిపాయి.

# రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోండి

## -జిల్లా ఇంచార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్

నంద్యాల ప్రతినిధి
, డిసెంబర్ 10, రిపబ్లిక్ న్యూస్ ::










రబీ సీజన్ లో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పనుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అభివృద్ధి సమావేశం అనంతరం జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య,జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సాగునీటి కాలువల కింద రబీ సీజన్లో ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని రైతులకు సూచించారు. తెలుగు గంగ కింద 84 వేల ఎకరాలు, ఎస్సార్ బీసీ కింద లక్ష ఎకరాలు, కేసి కెనాల్ కింద 90 వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు వారబంధీ పద్ధతిలో మార్చి 31 వరకు సాగునీటిని ఇచ్చేందుకు నీటిని విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం జలాశయంలో కేవలం 27 టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉందని నీటి లభ్యతను బట్టి వరి పంటకు నీటిని విడుదల చేసే వివరాలను వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ మరమ్మత్తులకు మూడు కోట్ల ప్రతిపాదనలు గత ప్రభుత్వం విస్మరించి ప్రస్తుతం 34 కోట్లకు చేరిందన్నారు. వంద సంవత్సరాలు చరిత్ర ఉన్న కేసి కెనాల్ మరమ్మతులను నిర్లక్ష్యం చేశారన్నారు. గోరుకొల్లు రిజర్వాయర్ కుంగినపప్పటికీ ఎలాంటి మరమత్తులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ కెసి కెనాలకు సంబంధించి స్థిరీకరించిన ఆయకట్టుకు నీటిని సరఫరా చేయాలంటే గుండ్రేవుల ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం అన్నారు. ఎమ్మెల్యేలు అందరూ మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తే కేసీ కెనాల్ కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నార.